## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 17 : ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి పరిధిలో శుక్రవారం ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. ఏరియాలోని ఓటర్ల వివరాలను బీఎల్‌వోలు సైదా, మౌనిక, జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీవో ఎల్ రమేశ్, సివిల్ సప్లయ్ అధికారి ఉమారాణి, తహసీల్దార్ విజయకుమార్, కృష్ణ, షాఖీర్ హుస్సేన్ ఉన్నారు.

## జేఎన్‌ఎస్‌లో స్వీప్ కప్ క్రికెట్ టోర్నమెంట్



జేఎన్‌ఎస్‌లో క్రీడాకారులతో శ్రద్ధా శుక్లా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 17 : ఓటు హక్కు కలిగిన ప్రతి యువత తప్పనిసరిగా వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పిలుపునిచ్చారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో స్వీప్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రద్ధా శుక్లా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. స్వీప్ కప్ నోడల్ ఆఫీసర్ ఎం హరిప్రసాద్ మాట్లాడుతూ అందరూ ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి కళోత్సవ్‌లో అక్షర ప్రతిభ



అక్షరను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ధర్మేంద్ర

హనుమకొండ సిటీ, నవంబర్ 17 : ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళోత్సవ్‌లో హనమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని పుప్పాల అక్షర మృదంగ వాయిద్యం విభాగంలో మొదటి బహుమతి గెలుచుకొని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా అన్ని రంగాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. అక్షర ప్రతిభను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు మాధవి, శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.



హనుమకొండ : వినయ్ భాస్కర్‌కు మద్దతు ప్రకటిస్తున్న మైనార్టీలు



నయీంనగర్ : క్రెడాయ్ సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

# మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బీఆర్‌ఎస్‌కు పలు సంఘాల మద్దతు

హనుమకొండ, నవంబర్ 17 : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మైనార్టీల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేశారని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండలోని నిత్య బాంక్వెట్ హాల్‌లో మైనార్టీ మేధావులు, విద్యావంతుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో వినయ్ భాస్కర్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు మైనార్టీలు మేధావుల సంఘం నాయకులు ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన వారికి చీఫ్‌విప్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బ్లూ బర్డ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ మజీద్, ఖాదీ బోర్డ్ చైర్మన్ మౌలానా యూసుఫ్ జహీర్, ఎంఐఎం ప్రెసిడెంట్ అబ్దుల్ సాహెబ్, జమా హిందు ప్రెసిడెంట్ మౌలానా ఆయూబ్ క్వాస్మీ , మౌలానా అబ్దుల్ రషీద్, ఎంకే నజరీన్ మౌలానా, అబ్బాస్, మాజిద్, ఎండీ కలిముల్లా ఖాన్, డాక్టర్ జియాఉద్దీన్, మహ్మద్ మసూద్ గులాం, సర్వర్ మున్నా, మహ్మద్ యాకూబ్, అబ్దుల్ కుదుస్, షఫీ, నయీమ్, అక్రమ్, మైనార్టీ డాక్టర్లు, అడ్వకేట్స్, ఐటీ ప్రొఫెషనల్స్, రిటైర్డ్ ఎంప్లాయీస్ పాల్గొన్నారు.

**క్రెడాయ్ ఆధ్వర్యంలో..**

నయీంనగర్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు క్రెడాయ్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ మేరకు కేయూ క్రాస్‌రోడ్డులోని క్రెడాయ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం క్రెడాయ్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల్లో తమ వంతు కృషి చేసి వినయ్ భాస్కర్‌ను గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాడ పురుషోత్తం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



దాస్యం వినయ్‌భాస్కర్‌కు మద్దతు ప్రకటించిన జిల్లా ప్లంబింగ్, శానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు

## మద్దతు ప్రకటించిన ప్లంబింగ్, శానిటరీ వర్కర్లు

హనుమకొండ, నవంబర్ 17 : కార్మికుల పక్షపాతి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జిల్లా ప్లంబింగ్, శానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొక్కుల కృష్ణయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వినయ్ భాస్కర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, రాష్ట్ర కన్వీనర్ రఘుపతిరెడ్డి, ప్లంబింగ్, శానిటరీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రాజు, ఉపాధ్యక్షుడు కొలిపాక లింగయ్య, నాయకులు గండ్రాతి రాజు, సుంకరి రాజు, మేకల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

- మేయర్ గుండు సుధారాణి
- నగరంలో ఇంటింటా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

ఖిలావరంగల్, నవంబర్ 17 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. గ్రేటర్ 29 డివిజన్‌లోని పాపయ్యపేట చమన్ మసీద్‌లో ముస్లిం పెద్దలను ఆమె కలిశారు. కారు గుర్తుకు ఓటు వేసి వినయ్ భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేసిందన్నారు. అలాగే, కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ చైర్మన్ షఫీ, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కే రహమాన్, మాల్వ రాజు, ముజీబ్, రఫీక్, ఎండీ అక్బర్, హతీక్, ఇజ్జగిరి భీమరాజ్, గొర్రె కుమార్, ములుగు ప్రశాంత్, మంద చంటి, మట్టెవాడ సారంగం, మైదాన్ కరుణాకర్, బిస్వాక శివ, బీసుపాక వరుణ్, ముత్యాల మహేందర్, మదాసు ఎలీషా పాల్గొన్నారు. అలాగే, పాపయ్యపేటలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలీం, నాగమణి, సాయి, జమీర్ ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి**

హనుమకొండ : అభివృద్ధి చేసిన పార్టీకి పట్టం కట్టాలని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్వకేట్స్ కాలనీలోని అపార్ట్‌మెంట్లో ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో మహిళలు మేము సైతం అంటూ వినయ్‌భాస్కర్‌కు బాసటగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ 30 డివిజన్ అధ్యక్షుడు అనిల్, వెంగళరావు చంద్రకళ, మధు, జూకంటి రాము, లక్ష్మణ్, కేశవరెడ్డి, శోభారాణి, రవి పాల్గొన్నారు.

**60వ డివిజన్‌లో..**

నయీంనగర్ : 60వ డివిజన్ వడ్డేపల్లిలోని విజయ్‌పాల్ కాలనీలో కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయ్ భాస్కర్ వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి తండమల్ల వేణు, అధ్యక్షుడు రామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**47వ డివిజన్‌లో..**

కాజీపేట : 47వ డివిజన్‌లో మహిళలు ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు పూర్ణిమ రాబర్ట్ మహిళలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెడుతూ వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, ఇన్‌చార్జి శిరిమల్ల దశరథం, మహిళలు కవిత, కస్తూరి, అనిత, ఈశ్వరమ్మ, దీపిక, శ్రీలేఖ, నవత, సంధ్యారాణి, సుమ, మహలక్ష్మి, సవిత పాల్గొన్నారు.



ఖిలావరంగల్ : పాపయ్యపేటలో ముస్లింలకు కరపత్రాలను అందజేస్తున్న మేయర్ సుధారాణి

**9వ డివిజన్‌లో..**

హనుమకొండ సిటీ : వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ 9వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. బూత్ ఇన్‌చార్జి కోరబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోనాయకులు కోమాకుల ప్రశాంత్, తుల రమేశ్, జంపాల శ్రీను, దుంపేటి రాజు, విశ్వనాథం, తుల రఘు పాల్గొన్నారు.



హనుమకొండ : అడ్వకేట్స్ కాలనీలో కరపత్రం అందజేస్తున్న దాస్యం రేవతి భాస్కర్



నయీంనగర్ : వడ్డేపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్



కాజీపేట : 47వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న స్థానిక మహిళలు



హనుమకొండ సిటీ : 9వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు